W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

8-1-2026

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్



ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగి లింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, బుధవారం మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

10



## ముగ్గురు మంత్రులు.. 30 శాతం కమిషన్లు

### మొనగాళ్ళు కాదు వారు మోసగాళ్ళు

### ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రు లు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని  బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. బుధ వారం ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ నూతన సర్పం చులు, ఉప సర్పంచుల అభినందన సభలో పాల్గొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారం లోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయి. షాపు ల్లో లేని యూరియా యాప్‌లలో ఎలా వస్తుంది? కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు, కూల్చివేతలు. కౌలు రైతు లకు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా? రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది? కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి.

10



## విస్తృతంగా ప్రైవేట్ బస్సుల తనిఖీలు

### ఈనెల 18 వరకు విస్తృత తనిఖీలు

### 764 బడి బస్సులు... బస్సుల తనిఖీ నిరంతర ప్రక్రియ

సత్తుపల్లి, మహా

జాతీయ రోడ్డు భద్రత  మాసోత్సవం ( జనవరి 1 నుంచి 31)తో పాటు ఇటీవల జరిగిన స్కూల్  బస్సుల ప్రమాద సంఘటనలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి విస్తృతంగా పాఠశాల బస్సుల తనిఖీలు ప్రారంభించారు.

10

### సత్తుపల్లిలో 32 బస్సులు తనిఖీలు

ఉన్నతాధికారుల  ఆదేశాల మేరకు బుధవారం సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ . జే.ఎన్. శ్రీనివాసరావు , సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి  స్థానిక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 32 బస్సులను తనిఖీ చేశారు.

## గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ ఛాంపియన్స్

### రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ ఛాంపియన్స్‌ను తీసుకురావడమే సీఎం కప్ 2025-26 ధ్యేయం అని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మణుగూరు మండలంలోని జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ ప్రాంగణంలో  క్రీడా జ్యోతిని వెలిగించి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిపి సీఎం కప్ 2025ఉ26ను హట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి మాట్లాడారు.



03

## అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ కబడ్డీ పోటీలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతం పినపాక మండలం ఏడుల్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 69వ ఎస్ జి ఎఫ్ అండర్ఉ17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ ఘనంగా బుధవారం ప్రారంభించడం జరిగింది.



04

# ఉద్యమకారులకు సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలి

## జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు



**నేలకొండపల్లి, జనవరి 7 మహా:** తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ నెల 10 న సూర్యాపేట లో జరిగే మహాసభ విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం జరిగిన ప్రచారంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రభుత్వం ఇస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, నాలుగు గదుల ఇంటిని నిర్మించాలని కోరారు. రూ.30 వేల గౌరవ వేతనం ను చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమ భవిష్యన్ కార్యచరణ ను రూపొందించేందుకు 10 వ తేదిన సూర్యాపేట లో భారీ బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జగన్, వెంకటేశ్వర్లు, తీగ రాములు, వెంకటేశ్వర్లు, కాకామాను మల్లిఖార్జున్రావు, అంబటి వెంకటేశ్వర్లు. రామనాథం, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# చెరువుమాధారంలో వైద్య సేవలు ప్రారంభం



**నేలకొండపల్లి, మహా:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎట్టకేలకు చెరువుమాధారం తరలించారు. బుధవారం నుంచి వైద్య సేవలు ప్రారంభించారు. నేలకొండపల్లి సీహెచ్సీ-పీహెచ్సీ లు ఒకే ఆవరణలో ఉన్న వాటిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను చెరువుమాధారం కు తరలించాలని గతంలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వివిధ కారణాల వలన తరలింపు జాప్యం జరిగింది. మంగళవారం జిల్లా కలెక్టర్ వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. బుధవారం నుంచి చెరువుమాధారంలో వైద్య సేవలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మేరకు స్థానిక వైద్యులు, సిబ్బంది సామాగ్రిని తీస్కుల్లి వైద్య సేవలు ప్రారంభించారు. ఈ పీహెచ్సీ పరిధిలో చెరువుమాధారం, పైనంపల్లి, మంగాపురం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, బుద్దారం ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం 19 మంది వైద్యులు, సిబ్బంది చెరువుమాధారం పీహెచ్సీ కి తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్ మాట్లాడారు.. ఇక నుంచి చెరువుమాధారంలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. త్వరలోనే అధునాతన సౌకర్యాలతో మరిన్ని సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగమణి, డాక్టర్.సన, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే మట్టా రాగమయి భేటీ

**సత్తుపల్లి, మహా:** హైదరాబాద్ ముఖ్య మంత్రి నివాసంలో హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్తుపల్లి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలోని పలు అభి వృద్ధి, సమస్యల సత్తుపల్లి నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ కార్యక్రమాలు పై మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి జ్ఞాపిక ను అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయ కులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమా ర్ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగం ధర్ సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు నాయకులు పాల్గొన్నారు

# మొక్కలకు నీరు పోసిన సర్పంచ్





**నేలకొండపల్లి, మహా:** నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో రోడ్డుకు ఇరుపక్కల మొక్కలకు నీరు పోసిన సర్పంచ్ అశోకా రాణి, సర్పంచ్ మాట్లాడుతూ .. చెట్లను రక్షంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని అన్నారు. గ్రామ పారిశు ధ్యం పై సర్పంచ్ ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం మంగాపురంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. గ్రామ సర్పంచ్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, రహదారుల వెంట పేరుకు పోయిన చెత్తను తొలగించారు. అలాగే డ్రైనేజీలో నిలిచిపోయిన మురుగును శుభ్రం చేసి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పనిచేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారు. ఈ పనులతో గ్రామ పరిసరాలు శుభ్రంగా మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మీ వీధి కి వచ్చే పంచాయితీ ట్రాక్టర్ లోనే వేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరిస్తేనే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు ప్రతిరోజు కొనసాగుతాయని అన్నారు.

# గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ ఛాంపియన్స్

- రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి
- గ్రామీణ క్రీడాకారుల భవిష్యత్తు మార్చే విప్లవాత్మక కార్యక్రమం
- రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి
- సీఎం కప్పు ద్వారా క్రమశిక్షణతో కూడిన బలమైన భవిష్యత్తు:ఎమ్మెల్యే పాయం
- మణుగూరు లో క్రీడా జ్యోతి ని వెలిగించి సీఎం కప్ 2025-26 ను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి



**మణుగూరు టౌన్,మహా:** గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచ ఛాంపియన్స్ ను తీసుకురావడమే సీఎం కప్ 2025-26 ధ్యేయం అని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి అన్నారు.బుధవారం మణుగూరు మండలంలోని జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ ప్రాంగణంలో క్రీడ జ్యోతిని వెలిగించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిపి సీఎం కప్ 2025ఉ26ను హట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిడి శ్రీహరి మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహించి ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యవంతమైన జీవనశైలిని పెంపొందించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి గల ఆలోచనకు సీఎం కప్ 2025ఉ26 ప్రతిరూపం అని స్పష్టం చేశారు.గ్రామాల్లోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్రస్థాయి వేదిక వరకు తీస్కుళ్లడమే ప్రభుత్వ లక్ష్యం. సీఎం కప్ ద్వారా క్రీడలను జీవితంగా మార్చుకునే అవకాశాన్ని యువతకు అందిస్తున్నాం తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ , భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. జూనియర్ గవర్నమెంట్ కాలేజ్ లో విద్యార్థులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ సీఎం కప్‌కు ప్రజల నుంచి లభించిన విశేష స్పందనకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్ , ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఎంపీఓ వెంకటేశ్వర్లు ,మండల అధ్యక్షడు నవీన్ , టౌన్ అధ్యక్షలు శివ సైదులు , మండల మహిళా అధ్యక్షరాలు సౌజన్య , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షలు తరుణ్ రెడ్డి , సమితి సింగారం సర్పంచ్ మాధవరావు , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనార్టీ అధ్యక్షలు రహీం భాష , కూనవరం సర్పంచ్ ఎనిక సరిత , లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్ , కట్టు మల్లారం సర్పంచ్ జగడి ప్రసాద్ , గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత , తోగూడెం సర్పంచ్ మడకం కృష్ణ , విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు , మండల ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పినపాకనియోజకవర్గంలో ఏ ఒక్కక్రీడా కారుడి ప్రతిభ వృథ కాకూడదు: ఎమ్మెల్యే పాయం

పినపాకనియోజకవర్గంలో ఏ ఒక్కక్రీడా కారుడి ప్రతిభ వృథ కాకూడదు అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి గ్రామంలో యువత క్రీడల్లో ముందుకు రావాలి. సీఎం కప్ ద్వారా క్రమశిక్షణతో కూడిన బలమైన భవిష్యత్తు నిర్మాణం జరుగుతుంది అని పిలుపునిచ్చారు.






మహా పత్రిక
ANN తెలుగు

# అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ కబడ్డీ పోటీలు





**మహా,పినపాక:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతం పినపాక మండలం ఏడుల్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 69వ ఎస్ జి ఎఫ్ అండర్ఉ17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ ఘనంగా బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి సీతక్క లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించి, మంత్రివర్యులను, ఎమ్మెల్యేలను ఘనంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడూర్ల బయ్యారంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం రాష్ట్రానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, "తెలంగాణ గడ్డపై, ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ క్రీడా విధానానికి నిదర్శనం. ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయి. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుంది అని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందితే అక్కడి యువతకు సరైన దిశ లభిస్తుంది. ఏడూర్ల బయ్యారంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు జరగడం ఇక్కడి విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతుంది. క్రీడలు గెలుపుఉఓటమికే పరిమితం కావూ అవి జీవితానికి అవసరమైన క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నేర్పుతాయి. తెలంగాణ ప్రభుత్వం గిరిజన యువత ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలకు పెద్దపీట వేస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మా ప్రాంత ప్రజలకు గర్వకారణం. ఇది కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదూ గ్రామీణ యువతలో దాగి ఉన్న అపారమైన ప్రతిభకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చే గొప్ప వేదిక.గతంలో ఇలాంటి పెద్ద క్రీడా పోటీలు నగరాలకే పరిమితమయ్యేవి. కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం గిరిజన, మారుమూల ప్రాంతాలను కూడా క్రీడా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తోంది. క్రీడల్లో క్రమశిక్షణ, కష్టపాటు, పట్టుదల ఉంటే గ్రామం నుంచే దేశాన్ని శాసించే క్రీడాకారులు తయారవుతారు. పినపాక నియోజకవర్గంలో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మైదానాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు నా వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తున్నాను. రేపటి రోజుల్లో ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ జెండా ఎగరవేసే క్రీడాకారులు రావాలని ఆకాంక్షస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటేల్ , ఎస్పీ రోహిత్ రాజు , ఐటీడీఏ పీఓ రాహుల్ పీడీ వీరన్న ,పోలేబొయిన అనిల్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ , క్రీడా అధికారులు, టీ పీ సీ సీ మెంబర్ చంద సంతోష్ , కాంగ్రెస్ పార్టీ పినపాక ,కరకగూడెం మండల అధ్యక్షలు గౌడిశాల రామనాథం గౌడ్, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సర్పంచులు, ఉపసర్పంచులు,నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, పినపాక నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ విజయవంతమైన నిర్వహణకు కంది సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుండి కంది సుబ్బారెడ్డి గారు, వారి తనయుడు విశ్వభారత్ రెడ్డి గారు అవసరమైన సహకారం అందించినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలకు మంచి పాలన అందించాలి

### నూతన సర్పంచులకు సన్మానం




**మహా, దుమ్ముగూడెం:** నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య జవాబుదారీగా ఉండాలని ప్రజలకు వీరికి ఇచ్చిన మంచి అవకాశాన్ని వినియోగించుకొని మంచి పాలన అందించాలని ఎంపీడీవో వివేక్ రామ్, తాహాసిల్దార్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రభుత్వ అధికారుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తాహాసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీరారెడ్డి, ఏపీవో సుకన్య, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల్లా బయ్యారం లో బుధవారం అట్టహాసంగా ప్రారంభమైన 69వ ఎస్ జీ ఎఫ్ అండర్ఉ17 జాతీయ కబడ్డీ పోటీల దృశ్యమాలిక.



## ేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో రగ్గులు, గిఫ్ట్ ప్యాట్లు పంపిణీ

**చర్ల మహా:** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలంలోని సింగసముద్రం గ్రామంలోని జిఎస్ ఎస్ ఛైల్డ్ కేర్ సెంటర్ కు చెందిన 125 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు రగ్గులు, గిఫ్ట్ ప్యాట్లు, సబ్బులు, పేస్ట్, బ్రష్, పౌడర్, ఆటబొమ్మలు పంపిణీ చేసిన సిఐ రాజువర్మ,సింగ సముద్రం పాఠశాల హెచ్ ఎం. వెంకటకృష్ణ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణా రెడ్డి. రాము, సతీష్, డేకేర్ సెంటర్ సిబ్బంది ఐ. రాజమ్మ, పూజారి లక్ష్మినారాయణ, సౌజన్య, అనూష, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రాజువర్మ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పేద విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

## వున్నం అచ్చమ్మకు నివాళులు అర్పించిన కేటీఆర్



**నేలకొండపల్లి, మహా:** బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి వున్నం అచ్చమ్మ (95) మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం ను తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం మండలం లోని ముజ్జుగూడెం లో ఆమె నివాసం కు వెళ్లి ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. బ్రహ్మయ్య ను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు. రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి. భూక్య సుధాకర్,నాగుబండి శ్రీనివాసరావు, కమదన ప్రవీణ్ తో పాటు వివిధ పార్టీల నాయకులు వేర్వేర్ గా ఆమె కు నీవాళులు అర్పించారు.



# సిరిగుండం పోడు సాగుదారుల జోలికి వస్తే ఊరుకోం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**మహా, దుమ్ముగూడెం:** సిరిగుండం గ్రామంలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఫారెస్ట్ అధికారులకు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని సిరిగుండం గ్రామాన్ని సిపిఎం బృందం సందర్శించారు ఆదివాసుల గత 30 సంవత్సరాలు ఉండి పోడు కొట్టి వ్యవసాయం సాగు చేస్తున్న సాగు భూములు వదిలి వెళ్లిపోవాలని ఫారెస్ట్ అధికారులు గత నెల రోజుల నుంచి బెదిరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు తరతరాలుగా సాగు చేస్తున్న అటవీ భూములను జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆదివాసి ప్రజలను ఫారెస్ట్ అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. 35 సంవత్సరాలుగా గ్రామంలో జీవిస్తున్న వారికి కనీస సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య వంశీకృష్ణ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు వీరభద్రం ప్రసాద్ సీతమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**మహా, దుమ్ముగూడెం:** క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉంటారని క్రీడల వల్ల స్నేహ బంధాలు పెంపొందుతాయని కొత్తపల్లి సర్పంచ్ దుర్గమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో్ై.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువతలో క్రీడల వల్ల పరిచయాలు స్నేహబంధాలు పెరుగుతాయని యువత చెడు వ్యసనాలకు దూరం కాకుండా క్రీడల్లో చదువులో రాణించాలని సర్పంచ్ తెలిపారు. ఏజెన్సీ మారుమూల గ్రామంలో క్రీడలు నిర్వహించడం వల్ల ఆదివాసీ యువతలోని ఐక్యమత్యం పెరుగుతుంది అన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులకు రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గోడ్వానా సంక్షమ పరిషత్ అధ్యక్షులు వీరయ్య ఏటిఏరాష్ట్ర అధ్యక్షులు జయ బాబు రేసు వీరస్వామి ఆదినారాయణమూర్తి సర్పంచ్ రవి ఉపసర్పంచ్ కుమారి రామకృష్ణ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనల పాటిస్తేనే రక్షణ

**మహా దుమ్ముగూడెం:** రహదారి భద్రతా నియమాలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమని ఎస్సై పి గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్ వద్ద నేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్ లో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రాం ఆటో లారీ మోటార్ వెహికల్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..అతివేగం ప్రమాదకరమని రహదారులు ప్రయాణించేటప్పుడు మద్యం సేవించి మొబైల్



ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు కళాశాలలు గ్రామాలు పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు శిక్షణా కార్యక్రమాలు వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగం వేగ నియంత్రణ మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ



ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశించారు.



## ప్రత్యేక ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వరరావు**

**మహా, దుమ్ముగూడెం:** విద్యార్థులు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని రానున్న పరీక్షల్లో సన్నద్ధం కావాలని ఇంటర్మీడి యట్ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి మార్చిలో జరిగే ప్రాక్టికల్ థియరీ ఎగ్జామ్స్ సన్నదం కావాలని 48 రోజులు ప్రణాళిక వేసుకొని మంచిగా చదవాలని సూచించారు. విద్యార్థులకు సబ్జెక్టులు ప్రయోగాల గురించి అడిగి తెలుసుకుని కళాశాల పరీక్ష ల్యాబ్ లను తనిఖీ చేసి రికార్డును పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి స్టడీ అవర్స్ విద్యార్థులు స్థితిగతులను అధ్యాపకులు గమనిస్తూ వారిని పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి, సీనియర్ అధ్యాపకులు కేపిడి మారాజు, పవన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చలిమంటలో పడి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను మృతి

**మహా, దుమ్ముగూడెం:** మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పూనెం. శ్రీనివాసరావు(శ్రీను) ప్రమాదవశాస్తు చలిమంటలో పడి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించారు. గత నాలుగు రోజుల క్రితం రాత్రి సమయంలో తన స్వగ్రామం సీతానగరంలో తన ఇంటి శ్రీను చలిమంట కాగుతున్నాడు. కాగా కొద్దిసేపటి అనంతరం ప్రమాదవశాత్తు చలిమంటలు పడిపోయాడు తన శరీరం మీద ఉన్న దుస్తులకు



నిప్పంటుకొని శరీరమంతా కాలిపోతుండగా కేకలు వేస్తూ మంటలను ఆర్పే ప్రయత్నం చేశాడు కానీ ఆ మంటలు అదుపులోకి రాలేదు పెద్దగా కేకలు వేయడానికి గమనించిన తన సోదరుడు నాగేశ్వరరావు ఇంటి నుండి బయటకు వచ్చి చూడగా అప్పటికే ఈ అగ్ని ప్రమాదంలో శ్రీనివాసరావు ముందు భాగము వెనుక భాగము తీవ్రంగా కాలింది . కాలిన గాయాలతో తీవ్రంగా బాధపడుతున్న శ్రీనివాసరావును 108 వాహనం ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తుండగా ఆరోగ్యం క్షణించి బుధవారం ఉదయం చికిత్స పొందుతూ మరణించారు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామ నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.పూనెం శ్రీనివాసరావు గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభ తొలి దశలోనే పర్ణశాల గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ గా గ్రామపంచాయతీ ప్రజలకు సుదీర్ఘకాలంగా తన సేవలు అందించారు.గ్రామీణ ఉపాధి హామీ పర్ణశాల గ్రామపంచాయతీ ఫీల్డ్ పూనెం. శ్రీనివాసరావు మృతికి నడిగడ్డ గ్తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు, పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు,సర్పంచ్ మడకం జోగయ్య, ఏపీవో సుకన్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పలు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

## టిఆర్‌ను కలిసిన తాటి

**దమ్మపేట ,మహా:** బుధవారం ఖమ్మం పట్టణానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రశిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ను ,అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. సభా వేధికపైనే పుష్పగుచ్చం అందించి టిఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ రాజకీయ పరిణామాల పై హైదరాబాద్ లోని తన పార్టీ కార్యాలయానికి వచ్చి కలవమని సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతీసుకొని సభావేదికపైకి తోడ్కొని వెళ్ళడం పై బిఆర్ఎస్ నాయకుల్లో పలు అంశాలు చర్చనీయాంశంగా మారాయి. దీంతో తాటి అభిమానులకు నూతనోత్సాహం తో సంబరాల్లో ఉన్నారు.





## వాసవి క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**దమ్మపేట ,మహా:** స్థానిక మండల కేంద్రంలో గల వాసవి భవన్ నందు 2026 సంవత్సరానికి సంబంధించిన వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జున రావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతోఅధ్యక్షుడిగా బచ్చు రవిచంద్ర, సెక్రటరీగా ముత్త పుల్లారావు,ట్రెజరర్‌గా మహంకాళి జగదీష్, రీజియన్ సెక్రటరీగా మండవల్లి సురేష్‌లను ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ ఆశయాలను ముందుకు తీస్తుళ్లుతూ, సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నూతన అద్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం టౌన్ ప్రెసిడెంట్ దారా ప్రసాద్, అత్తలూరు పోసి, సాయి, ప్రదీప్, పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
8-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ






**జూలూరుపాడు, మహా:** ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరిన సిపిఐ ప్రచార జాతకు ఘన స్వాగతం పలికి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. కొమరం భీమ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వలన ఈ దేశాన్ని అంబానీ, ఆదానీలను నరేంద్ర మోడీ మరింత ధనవంతులను చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ జిల్లాలో పేద ప్రజలకు పోడు భూమల పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఐ కి ఉందని, దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటాలలో అగ్ర భాగాన నిలిచారని, కార్మిక, విద్యార్థి, రైతు, మహిళ, యువజన సంఘాలను నిర్మించి దేశ సమైక్యత కోసం పోరాటలు నడిపిన చరిత్ర ఉందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో 5 లక్షల మందితో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, వేల్పుల మల్లికార్జున్, మున్నా లక్ష్మ కుమారి, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ సర్పంచి పెరిక నాగేశ్వరరావును సన్మానించిన కేటీఆర్

**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సన్మానించారు. బుధవారం ఖమ్మంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ తల్లాడ మేజర్ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి తో పాటు మండలంలో బీఆర్ఎస్ సర్పంచులను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో తల్లాడ మండల సర్పంచులు కార్యక్రమానికి హాజరై ఆయన చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, దగ్గుల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగారం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు



**సత్తుపల్లి,మహా:** గంగారం గ్రామంలో విద్యుత్ వినియోగదారుల సదస్సును గురువారం ఏర్పాటు చేయనున్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు తెలియజేశారు. గంగారం గ్రామంలో33/11_.వి సబ్ స్టేషన్ సి.జి.ఆర్.ఎఫ్ ఉ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియో గదారుల కోర్టు ఏర్పాటు చేస్తున్నా మని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వినియోగ దారు లు ఉదయం 10:30 గం" నుండి మధ్యాహ్నం 01:00 గం"వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్ పర్సన్ తెలిపారు. దీనిలో భాగంగా విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్ల సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసుల పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అత్యవసర సమాచారం కొరకు క్రింది నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఎన్.వి వేణుగోపాల చారి సెల్ నెంబర్: 871248131, కే. రమేష్ టెక్నికల్: 871 2481314,ఎన్.దేవేందర్ ఫైనాన్స్ : 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ : 8712481485. విద్యుత్ వినియోగదారుల సదస్సులో సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.



# కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

మహా,దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం అభివృద్ధి కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న (04) గ్రామపంచాయతీ మండల కంప్యూటర్ ఆపరేటర్లకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ వీరారెడ్డి కు ఆపరేటర్లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు లేకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని మా కుటుంబ ఆర్థిక సమస్యను దృష్టిలో ఉంచుకొని వేతనాలు మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు చంద్రకళ, విష్ణు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



అశ్వాపురం,మహా: మండల పరిధి చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ కొరసా అలివేలు, ఉపసర్పంచ్ వెన్న అశోక్ కుమార్ కలిసి పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రతి వార్డును సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు వారీగా ప్రజలను కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తక్షణ పరిష్కారం సాధ్యమైన అంశాలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామపంచాయతీకి వచ్చే నిధులు విడుదల కాగానే డ్రైనేజీలు, కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ భవనాన్ని నెలరోజులలో పూర్తి చేసి అందజేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు.వీధి దీపాలు, కరెంట్ స్తంభాలు, మురుగునీటి సమస్య, మంచినీటి సరఫరా వంటి సమస్యలు ఎక్కడ ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా సమన్వయంతో పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

# అమెరికా చట్ట విరుద్ధమైన చర్యలను భారత ప్రభుత్వం ఖండించాలి



నేలకొండపల్లి, మహా: వెనిజులా పై అమెరికా చేపట్టిన చట్ట విరుద్ధమైన చర్యలను భారత ప్రభుత్వం ఖండించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిదినేని కర్ణ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రము లోని కర్నాటి కృష్ణయ్య భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... అమెరికాలోకి మాదకద్రవ్యాలను చేరవేస్తున్నారని పేరిట వెనిజులా అధ్యక్ష భవనంపై మెరుపు దాడులకు పాల్పడి, రెండు గంటల్లోనే మదురోను, అతని భార్యను ఎత్తుళ్లడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో సైనికులతో పాటు ప్రజలు మరణించారని, వందల మంది గాయపడ్డారని అన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ సమరు నిల్వలు ఉన్న దేశం వెనిజులా అని, వాటిని కొల్లగొట్టేందుకే డ్రగ్ స్ టెర్రరిజం అనే ముద్ర వేసి ఆ దేశ సర్వభౌమాత్వన్ని కాలరాసిందని మండిపడ్డారు. అంతర్జాతీయ చట్టాలను సాహితం లెక్కచేయని అమెరికా సామ్రాజ్యవాది ట్రంప్ అనైతిక చట్ట విరుద్ధమైన చర్యలను ఖండించి, వెనిజులా ప్రజలకు మద్దతుగా భారత ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. యుద్ధ పిపాసి డోనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా మూడవ ప్రపంచ దేశాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, కిరణ్, చేన్నబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీ లను మర్యాద పూర్వకంగా కలిసిన

# తోగూడెం సర్పంచ్ పూనేం






పినపాక, మహా: మండల పరిధి ఏడుళ్ల బయ్యారం అండర్ 17 జాతీయస్థాయి బాలుర కబడ్డీ పోటీలకు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ బీ.రోహిత్ రాజ్ ఐపీఎస్ లను తోగూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.వారిని ఆదర్శం గా తీసుకొని తోగ్గుడెం పంచాయతీ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని మహా కి తెలిపారు.

# జిల్లాలో విస్తృతంగా ప్రైవేట్ బస్సుల తనిఖీలు

సత్తుపల్లి, మహా: జాతీయ రోడ్డు భద్రత మాసోత్చవం ( జనవరి 1 నుంచి 31) తో పాటు ఇటీవల జరిగిన స్కూల్ బస్సుల ప్రమాద సంఘటనలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి విస్తృతంగా పాఠశాల బస్సుల తనిఖీలు ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ . జే.ఎన్. శ్రీనివాసరావు , సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి స్థానిక ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 32 బస్సులను తనిఖీ చేశారు. బస్సుల కండిషన్, డ్రైవర్ల లైసెన్సులు, హ్యాండ్ బ్రేక్, బస్సుల టైర్ల కండిషన్, అత్యవసర ద్వారము,ఫిట్నెస్, ఇన్సూరెన్స్ సర్టిఫైట్స్ తదితర 24 అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి పాఠశాల బస్సుకు ఒక రిపోర్ట్ ను తయారు చేస్తున్నారు. సత్తుపల్లి ఏంవీఐ పరిధిలో 147 బడి బస్సులు ఉన్నాయి. ఈనెల 18వ తేదీ వరకు ఈ తనిఖీలు నిర్వహించబడతాయని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలియజేశారు. తనిఖీల అనంతరం తగిన చర్యలు తీసుకోవడంతో పాటు నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల వాహనాలు 764 ఉన్నాయని వాటి ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయి శ్రీనివాసరావు తెలిపారు.







# ముగ్గురు మంత్రులు.. 30 శాతం కమిషన్లు

## మొనగాళ్ళు కాదు వారు మోసగాళ్ళు

### ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో పాల్గొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయి. షాపుల్లో లేని యూరియా యాప్‌లలో ఎలా వస్తుంది? కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు, కూల్చివేతలు. కౌలు రైతులకు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా? రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది? కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారు. ఇప్పుడు ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నా .. కనీసం రైతులకు యూరియా కట్ట ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారనీ విమర్శించారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారు వాళ్లు. మరో వంద రోజుల్లో మన ప్రభుత్వమే వస్తుందని ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టుకోండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇప్పుడు రెండేళ్లు అయినా గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి భట్టి ఏమి సమాధానం చెబుతారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్లు దిండిగల రాజేందర్, ఖమర్, మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

## శోకసంద్రంలో గ్రామ ప్రజలు...



**తల్లాడ, మహా:** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన గొల్లమందల శ్రీనివాసరావు, ( సుబ్బు) (34), విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. వివరాల్లోకెళితే గొల్లగూడెయ మంగాపురం మధ్యలో ఉన్నటువంటి కౌలు భూమి మూడు ఎకరాల సాగు నిమిత్తం, పంట పొలానికి వెళ్ళాడు పొలానికి నీరు పెట్టే సమయంలో, పొలంలో ఉన్న మోటర్ ఫీజ్ వేసే సందర్భంలో ప్రాణాలను విడిచాడు. మరణ వార్త తెలుసుకున్న గ్రామ ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య, పాప బాబు, ఉన్నారు.

# ఖమ్మంలో బీఆర్ఎస్‌కు మరో షాక్

- .. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు కార్పొరేటర్లు
- ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి

**ఖమ్మం, మహా:** ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, బుధవారం మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.